క్లుప్తంగా

నేడు ఉచిత వైద్య శిబిరం

దేవరకద్ర: మండలంలోని నాగారం గ్రామంలో ప్రీతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచిత చెకప్, మందుల పంపిణీ ఉంటుందని, బీపీ, షుగర్, జ్వరం, జలుబుకి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలి



నవాబుపేట: మండలంలో సామాజిక సర్వేకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎలాంటి తప్పులు లేకుండా నమోదు జరగాలని అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రలోని ఎంఆర్‌సీ కార్యాయలయంలో కొనసాగుతున్న నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. నమోదు ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రజాపాలన విజయోత్సవాలు



దేవరకద్ర: మండలంలోని బస్వాయపల్లిలో ప్రజాపాలన విజయోత్సవం ఘనంగా నిర్వహించారు. మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం, రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

గోశాలకు తరలింపు



చిన్నచింతకుంట: మండలంలోని అమ్మాపూర్ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు, జాతర సందర్భంగా స్వామివారికి భక్తులు కానుకగా సమర్పించిన గోవులను మంగళవారం ఆలయ సిబ్బంది మహబూబ్‌నగర్ జిల్లా హనువాడ మండలం చిన్నదర్పల్లిలోని శ్రీలక్ష్మి గోశాలకు ఆటోలో తరలించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గోవుల సంరక్షణకే గోశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శివానందచారి, మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గోశాల పూజారి శ్రీనివాసులతో పాటు పలువురు ఉన్నారు.

నీటిని పొదుపు చేయాలి



నవాబుపేట: ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాలని ఉపాధి ఏపీఓ జ్యోతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో వాననీటిని ఒడిసి పట్టి భూమిలోని ఇంకింపజేసే ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల చెంత, పాఠశాల ఆవరణలో నీటిని భూమిలోకి ఇంకింపజేసే ట్యాంకుల నిర్మాణం చేపటడుతున్నట్లు ఆమె వివరించారు.

పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలి



చిన్నచింతకుంట: పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ ఎల్లయ్య సూచించారు. మంగళవారం చిన్నచింతకుంట మండలంలోని ఉంద్యాల ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శశి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



మహమ్మదాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



దేవరకద్రలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

- రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు ఘన నివాళి
- విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలతో నాయకుల నివాళులు

సాక్షి, నెట్‌వర్క్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

● జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్దన్ హాజరై ప్రసంగించారు.

బీటీపీ ఆధ్వర్యంలో..

● జిల్లా కేంద్రంలోని బస్టాండు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి బీటీపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పట్నం చెన్నయ్య మాట్లాడారు.

టీఎస్‌టీయూ ఆధ్వర్యంలో..

● టీఎస్‌టీయూ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్‌కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

● జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ సంపత్‌కుమార్ సింగ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్‌లో అంబేడ్కర్, జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పాత గ్రామ పంచాయతీ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైద్యాధికారి శరత్, మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

● గండేడ్ మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ సిబ్బంది సీఈఓ ఆశన్న, మేనేజర్ వెంకటయ్య పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ మండల కేంద్రంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, మాజీ ఎంపీపీ శాంతీబాయిలు మాట్లాడారు.

● చిన్నచింతకుంట ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రార్థన సమయంలో రాజ్యాంగ రక్షణ అమలుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. లాల్‌కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటపోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్లోబల్ ప్రైవేట్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ మురళీకృష్ణ హాజరై బహుమతులు అందజేశారు.

● నవాబుపేట మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో అన్ని శాఖల అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

● రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జడ్చర్లలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేశారు.

● మిడ్జిల్‌లో ఉపాధి హామీ సిబ్బంది ప్రతిజ్ఞ నిర్వహించారు. జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతిఅల్వాల్‌రెడ్డి, ఎంపీడీఓ గీతాంజలి, ఏపీఓ రాజేష్, కార్యదర్శి సాయన్న పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బీటీపీ నాయకులు



గండేడ్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



లాల్‌కోట పాఠశాలలో బహుమతులను అందజేస్తున్న ఎంఈఓ మురళీకృష్ణ



విద్యుత్ భవన్‌లో అంబేడ్కర్, జ్యోతిబాపూలే చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగులు



మిడ్జిల్‌లో ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

ప్రజాపాలనలో పల్లెల అభివృద్ధికి కృషి



చక్రాపూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన సాగిస్తూ పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మూసాపేట, అడ్డాకుల మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మూసాపేట మండలం చక్రాపూర్‌లో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. తర్వాత పాఠశాల వద్ద అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అక్కడే పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. పాఠశాలకు అదనపు గదులు, ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. తర్వాత అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లిలో అంగన్‌వాడీ భవన భవన నిర్మాణానికి, ముత్యాలంపల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనలో అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. రాత్రి కొౌకుంట్ల మండలం ఇస్రంపల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి, కొౌకుంట్లలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన, భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు శెట్టిశేఖర్, తోట శ్రీహరి, కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కిషన్‌రావు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గండేడ్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం గండేడ్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్యారంటీల పేరుతో పథకాలు అమలు చేస్తూ ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ రుణ మాఫీ, పలు పథకాలు అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆశన్న, మాజీ సర్పంచ్‌లు గోపాల్, రాజునాయక్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, బసప్ప, పులిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీతో ప్రజలకు లబ్ధి



సల్కర్‌పేట్‌లో పారంఫండ్ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

గండేడ్: ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎంపీడీఓ దేవన్న పేర్కొన్నారు. ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉపాధి హామీ పథకం కింద మన ఊరిలో పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. గండేడ్‌లో పశువుల షెడ్డు, సల్కర్‌పేట్‌లో పారంఫండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్లు, సీసీ రోడ్లు, తోటల పెంపకం, వంటి ఎన్నో పనులు చేపట్టడం జరుతుందన్నారు. దీంతో కూలీలకు కూడా ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఏపీఎం హరిశ్చంద్రుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలయ్య, మాజీ సర్పంచులు గోపాల్ పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్



19వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ ఏ.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం 19వ వార్డు పరిధిలోని పాత పోస్టుమార్టం గది రూట్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మున్సిపల్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీని పరిశీలించారు. ఆయా వార్డుల లో డ్రెయినేజీలు, సీసీరోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ కె.లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, కౌన్సిలర్లు మోతీలాల్, జాజిమొగ్గ నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాద్రీ, ఖాజాపాషా, చిన్నా, విఠల్‌రెడ్డి, ప్రశాంత్, అంజద్, రషీద్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

హన్వాడ: మండలంలోని గొండ్యాలలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న తెలిపారు. జనవరి 19న జరిగే మాదిగల మహాగర్జనను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా నట్టలి లక్ష్మి అధ్యక్షురాలిగా, కుల్కచెర్ల లక్ష్మి కార్యదర్శిగా, కోశాధికారిగా చెన్నమ్మ, పద్మమ్మ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వారితో బాటు మరో 15మంది సభ్యులను ఎన్నుకున్నారు.

కోడిపర్తిలో ప్రత్యేక పూజలు

జడ్చర్ల: మండలంలోని కోడిపర్తి వీరాంజనేయస్వామి దేవాలయంలో భజరంగ్‌దళ్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భజరంగ్‌దల్ నాయకులు శ్రీధర్, రవి, రఘు, భాస్కర్, చెన్నప్ప, వాసు, నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్ క్రైం: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మాడ్రన్ హై స్కూల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ డి. ఇందిర హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగంలో ఉండే ముఖ్య అంశాలను విద్యార్థులకు వివరించారు. ఆ తర్వాత లీగల్ సర్వీసెస్ యాక్ట్, ఫోక్స్ యాక్ట్, బాలల హక్కులతో ఇతర చట్టాలపై అవగాహన కల్గించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై కళాజాతా



జడ్చర్ల: ప్రజాపాలనలో ప్రజలకు ప్రభుత్వం హామీ లు నెరవేర్చి సౌకర్యాలు కల్పించిందని కళాజాతా బృందం వివరించింది. మంగళవారం మండలంలోని గంగాపూర్, పోలేపల్లి గ్రామాల్లో కళాజాతా నిర్వహిచారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృత కళాకారులు విజయకాంత్, అశోక్, జయప్రకాష్, లక్ష్మణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల తనిఖీ



మైనార్టీ గురుకుల పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న తహసీల్దార్ కృష్ణయ్య

దేవరకద్ర: మండలంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, స్విట్స్ శాలలో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను మంగళవారం సాయంత్రం తహసీల్దార్ కృష్ణయ్య తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, కూరగాయలు పరిశీలించారు. జిల్లాలో కొన్ని చోట్ల ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థకు గురవుతున్న కారణంగా జిల్లా అధికారుల ఆదేశంతో మండల అధికారులు తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో ఆర్ఐ శరత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అజోలా కవర్ల పంపిణీ



రైతులకు అజోలా కవర్లు పంపిణీ చేస్తున్న ఐసీఐసీ ఫౌండేషన్ సభ్యులు

హన్వాడ: అజోలా కవర్లతో రైతులకు ఎంతో ఉపయోగం ఉందని వ్యవసాయ శాఖ ఎక్సెటెన్షన్ అధికారి శిరీష తెలిపారు. మంగళవారం మండలంలోని బుద్దారంలో ఐసీఐసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అజోలా కవర్లను పంపిణీ చేశారు. ఇలాంటి కవర్లు రైతులకు అజోలా పెంచుకోవడంతో పశువులకు దాన పెట్టడంవల్ల పాలలో వెన్నశాతం కూడా పెరుగుతుందన్నారు. వరిచేల్లో కూడా కలుపుశాతం తగ్గించేందుకు పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి



మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న 45వ వార్డు ప్రజలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 45వ వార్డు పరిధిలోని టీడీగుట్ట మైదాన ప్రాంతంలో 36 గుంటల ప్రభుత్వ స్థలాన్ని (సర్వే నం.964) కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని, స్థానికులు మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఏ.ఆనంద్‌కుమార్‌గౌడ్, కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డిలకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. అక్కడ పోచమ్మ ఆలయానికి కేటాయించిన 250 చదరపు గజాలు ఆక్రమణకు గురవుతోందన్నారు. ఇప్పటికైనా స్పందించి అక్కడి ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులను బాధ్యులను చేయొద్దు



డీఈఓకు వినతిపత్రం ఇస్తున్న టీపీఆర్టీయూ నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మధ్యాహ్న భోజనం ఉపాధ్యాయులను బాధ్యులను చేయరాదని కోరుతూ టీపీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో డీఈఓ ప్రవీణ్‌కుమార్‌కు మంగళవారం సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపతిసింగ్ మాట్లాడుతూ భోజనం తయారీలో ఉపాధ్యాయులకు బాధ్యతలు ఇస్తే విద్యార్థులకు అందించే విద్యలో కుంటుబడుతుందని, ఈ విషయం వల్ల హెచ్‌ఎంలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి కాంప్లెక్స్ పరిధిలో ఒక ఒక ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని, జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, వాటిని భర్తీ చేయాలని కోరారు. ఈ విషయంలో డీఈఓ స్పందిస్తూ ఈ విషయాన్ని స్పెషల్ కేసుగా పరిగణించి ఉపాధ్యాయులను పంపిస్తామన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు, కార్యదర్శి రమాకాంత్ పాల్గొన్నారు.

డీఈఓకు సమ్మె నోటీసు

తెలంగాణ సమగ్ర శిక్షా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్షా సంఘం ఆధ్వర్యంలో నాయకులు డీఈఓ ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. 19 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని, చాలీచాలని వేతనాలతో జీవితాలను వెళ్లదీస్తున్నామని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వినతిపత్రం అందజేస్తే 100 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసినా సమస్యను పరిష్కరించడం లేదని, సమ్మె నోటీసు ఇస్తున్న నేపథ్యంలో స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, బాల్‌రాజ్, నాగలక్ష్మి, గఫర్, నరేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో జ్ఞాపక శక్తి పెరుగుతుంది

పాలమూరు: విద్యార్థి దశలో జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో మెరుగైన జ్ఞాపకశక్తి పెరుగుతుందని డీఈఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్ మలక్‌పేట్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మొత్తం 34 ప్రైవేట్ పాఠశాలల నుంచి 102మంది విద్యార్థులు హాజరుకాగా, గెలుపొందిన విజేతలకు డీఈఓ ప్రవీణ్ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ గుత్తా శశిధర్‌రెడ్డి, డాక్టర్ ప్రశాంత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు అవగాహన ర్యాలీ



దేవరకద్రలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

దేవరకద్ర: ఓటరు అవగాహన కోసం మంగళవారం మండల కేంద్రంలో అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అక్షరాస్యతను ప్రోత్సహించడంపై కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ ఖలీల్ అహమ్మద్, ఎంఆర్ఐ శరత్, సంతోష్, సృజన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618086349 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
మహబూబ్‌నగర్ మహ్మద్ తౌసిఫ్ అలీ - 73969 95582
కోస్గి కె. రమేష్ - 99486 98552
జడ్చర్ల పి. అంజనేయులు - 80966 88450

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : జి. శివుడు, యాడ్స్ మేనేజర్ - 9951602029

రంజిత్ కుమార్ - 90102 34478
కేశవులు - 90105 22215
శ్రీశైలం - 97051 35557
వెంకటయ్య - 90108 69797